పత్రికాప్రకటన కాకినాడ మార్చి 13, 2019.

ఓటర్ల నమోదు ఈ నెల 15వ తేదీ వరకే

ఫారం-6 దర్యాప్తు వెంటనే జరగాలి

వీడియో కాన్ఫరెన్స్ లో కలక్టరు కార్తికేయమిశ్రా.

జిల్లాలో ఓటర్ల నమోదు కోసం ఫారం-6ను ఈ నెల 15 వరకునే అనుమతిస్తారని జిల్లా కలక్టరు కార్తికేయమిశ్రా తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లపై జిల్లాలోని రిటర్నింగు అధికారులతో కాకినాడ కలక్టరేట్ నుండి బుధవారం నాడు నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో కలక్టరు మాట్లాడుతూ ఓటర్ల నమోదుకోసం వచ్చే ఫారం-6 దరఖాస్తులను ఏరోజు కారోజు పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆయా పోలింగ్ స్టేషన్ల పోలింగు అధికారులు, అసిస్టెంట్ పోలింగు అధికారులు ఇతర సిబ్బందికి ఈ నెల 17వ తేదీన శిక్షణలు నిర్వహించాలన్నారు. ఈ మేరకు ఆయా నియోజక వర్గాల్లో శిక్షణల నిర్వహణ కోసం అనువైన ప్రదేశాలను గుర్తించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా పి.ఓ, ఎపిఓలకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని కలక్టరు ఆదేశించారు. ఎమ్ఎల్ సి ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, బ్యాలెట్ బ్యాక్సులు సిద్ధం చేయాలన్నారు. సాధారణ ఎన్నికల కోసం ఇవిఎమ్‌ల స్టోరేజ్‌కు స్ట్రాంగ్ రూంలు నియోజకవర్గాలలో సిద్ధం చేయాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టరు ఎ.మల్లిఖార్జున, రాజహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీ, ఎటపాక సబ్-కలక్టరు అభిషిక్త్ కిషోర్, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె.రమేష్ , జెసి-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్ఓ ఎమ్.వి.గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)